# మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం

- హెలిక్యాప్టర్ ల్యాండింగ్ కోసం బుల్లెట్ ఫైర్
- బుల్లెట్ గడ్డిపై పడి చెలరేగిన మంటలు

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**



తెలంగాణ రెవెన్యూ,సమాచార పౌర శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి హెలికాప్టర్ ప్రమాదం తప్పింది. కలక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్ లో పైలట్ హెలికాప్టర్ ను ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేశారు. అయితే బుల్లెట్ అక్కడే ఉన్న గడ్డిపై పడి మంటలు చెలరేగాయి. తెలంగాణ రెవెన్యూ, సమాచార పౌర శాఖలమంత్రిపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కి హెలికాప్టర్ ప్రమాదం తప్పింది. శనివారం భూభారతి చట్టం-2025 అవగాహన సదస్సుకు హాజరయ్యేందుకు నాగర్‌కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లు రవి, సంపత్‌కుమార్ హెలికాప్టర్‌లో వెళ్లారు. కలక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్ లో పైలట్ హెలికాప్టర్ ను ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేశారు. అయితే బుల్లెట్ అక్కడే ఉన్న గడ్డిపై పడి మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు, ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. మంటలను గమనించి పైలట్ హెలికాప్టర్ ను గాలిలోనే ఉంచి నేలకు దించకపోవడంతో మంత్రి పొంగులేటి బృందానికి పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

# ఢిల్లీలో కుప్పకూలిన భవనం- నలుగురు మృతి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఢిల్లీలోని ముస్తఫాబాద్ ఏరియాలో శనివారం తెల్లవారుజామున నాలుగు అంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. శిథిలాల కింద దాదాపు రెండు డజన్ల మంది చిక్కుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు కనీసం 14 మందిని రక్షించామన్నారు. శిథిలాల కింద మరింత మంది ఉండే అవకాశం ఉన్నట్లు- తెలిపారు. ఘటన స్థలంలో పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి సహాయక చర్యలు చేపట్టాయి.




# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన

**హైదరాబాద్- నీలగిరివార్త :** ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశా-రు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అను గుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని, ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత.. మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందర-య్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- స-ంమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయా-రు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాథుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాలేజీ భవనం పైనుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

**సూర్యాపేట- నీలగిరివార్త :**

కాలేజ్ భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. చిలుకూరు మండలం గేట్ ఇంజినీరింగ్ కాలేజ్ లో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కృష్ణవేణి అనే విధ్యార్థిని బీటెక్ చదువుతోంది. శనివారం తెలవారుజామున కాలేజ్ భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే, ఆత్మహత్య చేసుకునే ముందు..హాస్టల్ గదిలో తల్లితో కృష్ణవేణి ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజ్ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా? లేక కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# ధరణి లోపాలను సరిదిద్దిన భూభారతి: కడియం

**జనగామ- నీలగిరివార్త :** రైతుల భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధరణిలోని లోపాలను భూ భారతి ద్వారా సవరించవచ్చ న్నారు. ధరణిలో పేర్లు తప్పు పడినా.. ఏ రకమైన సమస్య ఉన్నా సవరించుకునే అవకాశం లేదన్నారు. సాదాబైనామాలకు కూడా ధరణిలో పరిష్కారం లభించలేదన్నారు. భూ భారతిలో సమస్యలకు పరిష్కారం ఉంది.. అధికారులు మనసు పెట్టి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.రైతులకు బ్రహ్మాండంగా అవగాహన ఉంది కానీ అధికారులనే ట్రైన్ చేయాలని ఎమ్మెల్యే కడియం అన్నారు. రైతులకు బెటర్ సర్వీసెస్ ఇచ్చే ప్రయత్నం చేయాలి కానీ సమస్య పరిష్కారం కాదని తిరిగి పంపించవద్దన్నారు.

# ఇంద్రవెల్లి నెత్తుటి గాయానికి 44 ఏండ్లు

- నాటి ఇంద్రవెల్లి, మద్దిమడ నుండి
- నేటి అబుజ్‌మడ్ వరకు
  ఆగం అవుతున్నా ఆదివాస బతుకులు.
- గుడు.. గుడు.. గుడు చప్పుడు
  గోండు గుండెల్లోకి తుపాకి గుళ్ళు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నెత్తురు గాయానికి అప్పుడే 44 ఏండ్లు నిండాయి.సరిగ్గా 1981 ఏప్రిల్ 20 న పచ్చని ఇంద్రవెల్లి అడవి రక్త సికతం ఐయ్యింది.పోలీసు కాల్పుల్లో 13 మరణించగా 20 మంది గాయపడినట్లు ప్రభుత్వం ప్రకటించగా 60 మందికి పైగా మరణించగా వందమందికి పైగా గాయపడినట్లు గిరిజన సంఘాలు ప్రకటించాయి. దీనిని స్వతంత్ర భారతం లో మరో జలియన్ వాలబాగ్ అభివర్ణించారు కొందరు మేధావులు .ఈ జిల్లాలో 52 శాతం అడవి వుండగా గోండు, కొలాం, పర్ధాన్, కోయ, కోయతుర్,నాయక్ పోడ్,లంబాడి తెగల వారు అధికంగా వుంటారు.సున్నపు రాయి,బొగ్గు గనుల ఖనిజ సంపదకు నిలయం. పారిశ్రామిక ప్రాంతమైన కాగజ్ నగర్,బెల్లం పెల్లి,మందమర్రి,శ్రీరాంపూర్ ,రామకృష్ణ పూర్, మంచిర్యాల వరకు కరీంనగర్, వరంగల్, ఆంధ్రప్రాంతం నుంచి వలస వచ్చిన వారు అధికంగా వుంటారు.సింగరేణి గనుల్లో వీరి సంఖ్య ఎక్కువ.

### జగిత్యాల జైత్ర యాత్ర ప్రభావం

1978 లో జగిత్యాల జైత్రయత్ర,సిరిసిల్ల రైతాంగ ఉద్యమ ప్రభావం ఆదిలాబాద్ జిల్లా గోండుల పై పడింది. ఇక్కడి గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తూ,అటవీ ఉత్పత్తులు బంక, తేన,ఇప్పపువ్వు సేకరిస్తూ జీవించే వారు.వీరి ప్రధాన సమస్య పోడు వ్యవసాయం.ఈ సమస్య మీదనే పోలీసు,పారెస్ట్ సిబ్బంది తో తరుచూ ఘర్షణలు జరిగేవి.ఇంద్రవెల్లి మారణ కాండకు కూడా పోడు భూమి వ్యవసాయమే ప్రధాన కారణం.కొమురం భీం,రాంజీ రగలిచిన ..మావో నాటో మావో సర్కర్.. నినాదం ఇంకా గోండు గుడాలలో రగులుతూనే వుంది.

### 1981 ఏప్రిల్ 20 ఇంద్రవెల్లి సభ..

ఏప్రిల్ 20 న గిరిజన రైతు కూలి మొదటి మహాసభ ఇంద్రవెల్లి లో జరపాలని నిర్ణయించారు.చట్టబద్ధంగా అనుమతి కూడా తీసుకున్నారు.మార్చి నుంచే వాల్ పోస్టర్, వివిధ భాషల్లో కరపత్రాలు,వాల్ రైటింటి ,గోండు గుడాలలో సమావేశాలతో విస్తృత ప్రచారం చేసారు.గజ్జల గంగారాం,కటకం సుదర్శన్ ,దాసరి లక్ష్మి కాంతం ఉరఫ్ పొరకల దొర నాయకత్వం లో 20 మంది యువకులు హైదారాబాద్ నుంచి వచ్చి గ్రామాలలో ప్రచారం చేసారు. దీనికు తోడు కాగజ్ నగర్, బెల్లంపెల్లి, మందమర్రి,మంచిర్యాల నుంచి అనేక మంది సభ విజయవంతం కోసం ప్రచారనికై వెళ్ళారు. అదిలాబాదు పట్టణంలో ప్రత్యేకంగా అద్దె ఇల్లు కూడా తీసుకు న్నారు. సభ జరిగే రోజు ఇంద్రవెల్లి లో వారంతపు సంత జరుగుతుంది.దీనికి తోడు ఉట్నూర్ సమీప గొండ్ గుడలైనపిపల్ దరి ,కేసి గూడ, దశ్నపూర్, తిప్పరి, పిట్ట బొంగారం లాంటి సమీప గూడలనుంచి వేల సంఖ్యలో ఆదివాసులు సభకు వచ్చారు.ప్రధానంగా పోడు భూమి సమస్య తీరి, పోలీసు,పారేస్ట్ వారితో అనునిత్యం ఘర్షణలు సమీసి పోతాయని ఆశతో వచ్చారు.మొదట సభ కు అనుమతి ఇచ్చినా ప్రభుత్వం 19 వ తేది రాత్రి అనుమతి రద్దు చేసి,144 సెక్షన్ ప్రకటించింది.ఈ విషయం తెలియక వేల సంఖ్యలో ఆదివాసులు సభకు వచ్చారు.ఈ సందర్భంగా ఒక మహిళ ,పోలీసు మధ్య జరిగిన ఘర్షణ తో ఆర్డీఓ కాల్పులకు ఆదేశాలు ఇవ్వడం తో ఇంద్రవెల్లి రక్త సిక్తం అయ్యింది.ఈ కాల్పుల్లో 13 మంది మరణించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎకనామిక్స్ ,పొలిటికల్ వీక్లీ పత్రిక ప్రతినిధి రఘురాం విస్తృతంగా గుడలలో పర్యటించి 1981 జూన్ 13న కార్నేజ్ ఎట్ ఇంద్రవెల్లి పేరిట విడుదల చేసిన రిపోర్ట్ లో250 మంది మరణించినట్లు వందలాది మంది గాయపడినట్లు పేర్కొన్నారు.అనేక మంది హాస్పటల్ వెళితే పోలీసు కు దొరుకుతామని ఇంట్లో ఉండి,వైద్యం అందక మరణించినట్లు పేర్కొన్నారు.

### స్తుపాల కూల్చివేత

ఇంద్రవెల్లి అమరవీరులకు 1983 రైతు కూలీ సంఘం స్థూపం నిర్మించి,సంస్మరణ సభ జరిపింది.జార్జి ఫెర్నాండెజ్ ,వరరారావు,గద్దర్ లాంటి వారు సభకు వచ్చారు. 1985 ఈ స్థూపాన్ని పోలీసు లు కూల్చి వేశారు. మళ్ళీ 1986లో ప్రభుత్వమే స్థూపాన్ని నిర్మించింది. సంప్రదాయ పద్ధతిలో గోండు లు గుస్సాది నృత్యం చేసి నివాళులు అర్పిస్తారు. అయితే ఈ ఏడాది సభ జరపాలని కొమురం భీం జిల్లా మంచిర్యాల డివిజన్ కమిటీ మావోయిస్టు పార్టీ ప్రకటన ,విడులచేసింది.దీనితో ప్రత్యేకత సంతరించు కున్నది.ఎందుకంటే 1981 ఏప్రిల్ 20 న సభ జరిపింది పీపుల్స్ వార్ అనుబంధ గిరిజన రైతు కూలీ సంఘం జరపడం గమనార్హం.

### తీరని ఆదివాసుల పోడు సమస్య

నాటి నుంచి నేటివరకు ఆదివాసుల పోడు భూమి సమస్య తీరడం లేదు.కొమురం భీం చేసిన భూపోరటం ఫలితంగా 1940 నిజాం ప్రభుత్వం హైమన్ డార్ఫ్ నూ గిరిజనుల సమ్యాల మీదా అధ్యయన కమిటీ గా వేసింది.ఆయన నివేదిక ఆధారంగా ట్రైబల్ ఏరియస్ దస్తర్..ఉల్ అనర్ చట్టం వచ్చింది.తదుపరి 1949 ట్రైబల్ ఏరియా రెగ్యులేషన్ చట్టం వచ్చినా,170 ఆక్ట్ లు ఎన్ని వచ్చినా ఆదివాసుల భూమి సమస్య తీరడం లేదు.ఈ దేశ మూల వాసు లు అయినా ఆదివాసులను విస్మరిస్తే చరిత్ర తప్పిదమే అవుతుంది.



- పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713

# మంత్రి పదవి ఇవ్వకుంటే సీఎంనే దించేస్తం

మొదటిపేజీ తరువాయి..

ఖాయం అని పేర్కొంటూ సీఎం సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో విడుదలైన లేఖ కలకలం సృష్టిస్తున్నది. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రాకుండా అడ్డుపడుతున్నారన్న ఆరోపణలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, రెడ్డి సామాజికవర్గమంత్రులను హెచ్చరిక జారీచేస్తూఈలేఖలు నారాయణపేట జిల్లామక్తల్ పట్టణంలో కొంతమందికి పోస్ట్ ద్వారా అందాయి. గతంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వొద్దని.. అనేక అక్రమాలకు పాల్పడుతున్నారంటూ కొందరు ఆయనకు వ్యతిరేకంగా సిరీస్ లేఖలు విడుదల చేశారు. తర్వాత ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఖాయమనుకున్నారు. అనూహ్య పరిణామాల నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణ వాయిదా పడింది. ఈ క్రమంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సీఎం,మంత్రుల్ని హెచ్చరిస్తూ తాజాలేఖ విడుదలైంది. పోలీసు యంత్రాంగం ఎమ్మెల్యే ఆదేశాలతో వాటిని స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. ఈ లేఖతో ముదిరాజ్ సామాజిక వర్గానికి పార్టీకి సంబంధం లేదని, కొందరు కావాలని సృష్టిస్తున్నారని ఆ పార్టీ ముదిరాజ్ నాయకుడు కోళ్ల వెంకటేశ్ వెల్లడించారు.

### లేఖలో సీఎం, రెడ్డి మంత్రులకు హెచ్చరికలు

రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సీఎం, మంత్రులకు హెచ్చరిక మేము (ముదిరాజ్ సామాజిక వర్గం) తెలంగాణ జనాభాలో మొదటి స్థానంలో ఉన్నం. మా సామాజిక వర్గం నుంచి ఒకే ఒక్క ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎన్నికయ్యారు. మా ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తామని మీరు హామీ ఇచ్చారు. ఇంతవరకు ఊసెత్తడం లేదు. మా ఎమ్మెల్యేకు మంత్రి పదవి రాకుండా మీరు అడ్డుపడుతున్నరు. మా ఎమ్మెల్యేకు టికెట్ మీ దయా దాక్షిణ్యాలపై రాలేదు. ఆయనపై మల్లికార్జున ఖర్గే ఆశీస్సులున్నయి. నువ్వు నీ సామాజిక వర్గంవారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మంత్రి పదవి ఖాయం. నువ్వు నీలం మధు ముదిరాజ్‌తో కుమ్మక్కై వంద కోట్ల బేరం కుదుర్చుకొని అతడికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని ప్రయత్నం చేసినవు. ఈ విషయం ఏఐసీసీకి తెలిసి నీకు మొట్టికాయలు వేసింది.ఖబడ్దార్ బిడ్డా!నీపలుకుబడి ఉపయోగించి మా ఎమ్మెల్యేకు మంత్రి పదవి రాకుండా చేశావో? నీ భరతం పట్టడం ఖాయం. రాష్ట్రంలో కాంగ్రెస్ ఖతం. నిన్ను సీఎం పదవి నుంచి దించడం అనివార్యం.

# సర్కారు భజనకే భారీ నజరానా!

మొదటిపేజీ తరువాయి..

ఈనాడు,ఆంధ్రజ్యోతిలకు అగ్రతాంబులం దక్కిందంటూ వైసీపీ పార్టీ ఆరోపించింది. తదుపరి ఐదేళ్లలో వైసీపీ అధికారంలో ఉండగా సాక్షి మీడియా సంస్థలకు ప్రభుత్వ ప్రకటనల రూపంలో ప్రభుత్వ నిధులు దండిగా కట్టబెట్టారని టీడీపీ ఆరోపించింది. తిరిగి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం హయాంలో మీడియా సంస్థలకు ఇచ్చిన ప్రకటనలపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. 2019-24మధ్య జగన్ ప్రభుత్వం మొత్తం రూ.859.29కోట్ల విలువైన ప్రకటనలు జారీ చేసింది. ఇందులో జగన్ హయాంలో మొత్తం పత్రికలకు ఇచ్చిన ప్రకటనల్లో 43శాతం అంటే రూ.371.2కోట్లను సాక్షి పత్రికకు జారీ చేశారని ఏసీబీ తేల్చింది. అదే సమయంలో అన్ని టీవి చానళ్లకు కలిపి రూ.28.71కోట్ల విలువైన ప్రకటనలు జారీ చేశారు. వాటిలో సాక్షితో పాటు వైసీపీ అనుకూల టీవీ చానళ్లకు రూ.16.17కోట్ల ప్రకటనలు ఇచ్చారు. ఏబీఎన్, ఆంధ్రజ్యోతి, టీవీ 5, మహాన్యూస్ వంటి చానళ్లకు, ఆంధ్రజ్యోతి పత్రికకు ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేదని గుర్తించింది. అంతేగాక ప్రభుత్వ ఉత్తర్వులు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా అడ్డగోలుగా టారిఫ్‌లు పెంచి, సమాచార పౌరసంబంధాల శాఖ సాక్షి మీడియా సంస్థలకు ప్రకటనలు జారీ చేసిందని పేర్కొంది. సాక్షి పత్రిక, టీవీకి అప్పటి సమాచార శాఖ పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి అనుచిత లబ్ధి చేకూర్చారని ఏసీబీ ప్రాథమిక దర్యాప్తులో తేల్చింది. ఈ మేరకు ఆయనపై అభియోగాలు మోపింది. నిజానికి ఉమ్మడి రాష్ట్రంలో 1981 జూలై 23న జీవో 431ద్వారా పక్షపాతానికి తావులేకుండా మీడియా సంస్థలకు ప్రభుత్వ ప్రచార ప్రకటనలు జారీ చేయాలని ఆదేశాలున్నాయి. పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా అందరికి అవకాశం కల్పించేలా ప్రకటనలు జారీ చేసి పత్రిక స్వేచ్ఛను పరిరక్షించాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నాయి.

### తెలంగాణలోనూ ఆస్థాన మీడియా పోషణకే పట్టం

తెలంగాణరాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ తన మీడియా సంస్థలు నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, టీ న్యూస్ లకు సింహభాగం ప్రభుత్వ ప్రకటనలు కట్టబెట్టడం ద్వారా అనుచిత లబ్ధి చేకూర్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఇటీవల బహిర్గతం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014-2023 మధ్య కాలంలో 1,757కోట్లను ప్రభుత్వ ప్రకటనలకు వెచ్చించగా.. అప్పటి సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన మీడియా సంస్థలకు 38.4శాతం నిధులు మళ్లించారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్న మీడియా సంస్థలకు ఏకంగా రూ.348.43కోట్ల ప్రకటనలు జారీ చేశారు. ఇందులో నమస్తే తెలంగాణ కు రూ.182కోట్లు,తెలంగాణ టుడేకు రూ.150కోట్లు, టీ న్యూస్ చానల్ కు రూ.16.43కోట్ల విలువైన ప్రకటనలు జారీ చేశారు. పత్రికల సర్క్యులేషన్లను, టారిఫ్ లను పెంచి మరి ప్రకటనలు ఇచ్చుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొంటున్నది. తన మీడియా సంస్థల టారిఫ్ రేట్లను అడ్డగోలుగా పెంచుకుని..గిట్టని పత్రికల టారిఫ్ లు తగ్గించేశారని..వారికి ప్రకటనలు ఇవ్వకుండా మార్గదర్శకాలను తుంగలో తొక్కారని లెక్కలు తేల్చింది. అప్పటి సీఎం కేసీఆర్ సమాచార శాఖకు ప్రాతినిధ్యం వహించినందున.. అక్రమాలకు ఆయన బాధ్యత వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నది. ఓ పత్రికకు ప్రకటనలు ఇవ్వాలంటే కనీసం 18నెలలు ఆ పత్రిక ప్రచురణలు వెలువడాలన్న నిబంధనలుండగా..తెలంగాణ టుడే పత్రిక ప్రారంభమైన మూడు నెలలకే అధికారిక ప్రకటనలు జారీ చేశారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించడం గమనార్హం. ఉమ్మడి రాష్ట్రంలో నమస్తే తెలంగాణ ప్రకటనల టారిఫ్ రూ.875 ఉండగా బీఆర్ఎస్ పాలన లో రూ.1500కు పెరిగిపోయిందని ఇది బీఆర్ఎస్ అధికార దుర్వినియోగానికి నిదర్శనమని కాంగ్రెస్ విమర్శించింది.

# చర్యలు అందరిపైనా.. తనపైనేనా..!

మొదటిపేజీ తరువాయి..

చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

# గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

మొదటిపేజీ తరువాయి..

పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేం దుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తా విస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# దుండగుల కాల్పుల్లో భారతీయ యువతి మృతి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** కెనడాలో భారతీయుల వరుసగా హత్యకు గురవుతున్నారు. ఒట్టావా సమీపంలోని రాక్‌లాండ్ ప్రాంతంలో ఓ భారతీయుడు కత్తి పోట్లకు గురై మృతి చెందిన విషయం మరువక ముందే మరో భారతీ-యురాలు కాల్పుల్లో మృతి చెందింది. భారత కాన్సులేట్ తెలిపిన వివరాల ప్రకారం.. హమిల్టన్‌లోని కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధవా ఓ దుండగుడు కాల్పులో మృతి చెందింది. రంధవా బస్టాప్ వద్ద వేచి ఉండగా.. రెండు కార్లలో వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు. అయితే, అందులోని ఓ బుల్లెట్ మిస్ అయ్యి రంధవాకు తగిలింది. ఘటనపై సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆమె అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. హర్‌సిమ్రత్ రంధవా మతిపై భారత కాన్సులేట్ దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. మృతురాలి కుటు-ంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని, అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చింది.



# ప్రపంచంతోనే పోటీ!

మొదటిపేజీ తరువాయి..

సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# బిజెపితో లోపాయకారి ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

తీసుకోకూడదనే ఉద్దేశంతోనే మోదీకి కేటీఆర్ దాసోహమయ్యారని ఆరోపించారు. భారాస బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, పదేళ్లపాటు మోదీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ ఆ పార్టీ మద్దతిచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి భాజపాకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. భాజపాకి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాని గెలిపించాలని ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. ఇటవలి పరిణామాలు గమనిస్తే వారిమధ్య ఉన్న బంధం తెలుసుకోవచ్చన్నారు. ఇరు పార్టీలది ఒకటే ఎజెండా అని అన్నారు.



# కన్నీరు పెట్టించిన చిన్నారి కథ!

మొదటిపేజీ తరువాయి..

అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.


# ప్రజలకు అండగా గులాబీ జెండా

మొదటిపేజీ తరువాయి..

రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించేందుకు సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ విలువ బీఆర్ఎస్ అవసరం ప్రస-్తుతం ప్రజలకు తెలిసి వచ్చిందన్నారు. ఉమిత్యాల తండాకు చెందిన కొంతమంది యువకులు మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో నాయకులు బాస్ హనుమంతు నాయుడు, నాగరిదొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య ,చక్రధరరావు, శ్రీరాములు , మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమాయక యువతులతో వ్యభిచారం

గుట్టురట్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్- నీలగిరివార్త :** సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వ హిస్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతులకు మాయమాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతులను రక్షించారు. ముఠాలోని మహమ్మద్ అవియాస్, హుస్సేన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న లడ్డు, స్వప్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ఘనంగా గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ అన్యువల్ డే వేడుకలు

. ఆట పాటలతో సందడి చేసిన విద్యార్థులు
. మంచి విద్య అందించడమే గోల్డెన్ స్కూల్ లక్ష్యం
. స్కూల్ కరస్పాండెంట్ కందుకూరి కార్తీక్ ప్రిన్సిపాల్ సుంకనపల్లి ప్రవీణ్ కుమార్





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మండల కేంద్రంలోని గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ అన్యువల్ డే (సెలబ్రేషన్) వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల యాజమాన్యం మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు డ్యాన్స్ లతో సందడి చేశారు ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కందుకూరి కార్తీక్ మాట్లాడుతూ గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ ప్రారంభించి మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టడం సంతోషంగా ఉందని విద్యార్థులకు బోధించే విద్య మొదటి దశలోని తీర్చిదిద్ది ఉన్నతమైన చదువుల వైపు మళ్లించడమే మా గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ లక్ష్యం అని తెలిపారు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ సుంకనపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో వారి భవిష్యత్తును ఉన్నతమైన శిఖరాలుగా నిర్మించుకోవడానికి బాటలు వేయడమే మా స్కూల్ యొక్క ఉద్దేశమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఐశ్వర్య అంకిత స్రవంతి చందన విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ నర్సింగాపూర్ అంగన్‌వాడీ సెంటర్‌లో ఫోషణపక్వాడ్ వారోత్సవాలు




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం మల్లాపూర్ నర్సింగాపూర్ అంగన్‌వాడీ సెంటర్ లో ఫోషణపక్వాడ కార్యానికి ఐసీడీఎస్ సూపర్వైసర్ శంకరమ్మ అధ్వర్యం లో నీర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమం కురగాయల జాతర ఫోషణ మాసంలో బాగం గా నిర్వహిం చుకొని తల్లులకు కిచెన్ గార్డెన్ పెంపకం యొక్క ప్రముఖత గూర్చి సూపర్వైసర్ శంకరమ్మ వివరించి తాళ్లు పిల్లలు స్థానికంగా దొరికే పండ్లూ ఆకుకూరలు తిని ఆరోగ్యంగా జీవించాలి అని సూచనాలు ఇచ్చారు ఈ కార్యక్రమం లో నర్సింగాపూర్ కార్యదర్శి శేఖర్ ఏంఎల్ హెచ్పి వినూత్న ఏఎన్ఎం పుష్ప స్కూల్ టీచర్స్ గంగాభవాని రవళి హైస్కూల్ నర్సింగాపూర్ హెచ్ఎం ఎంఈఓ శ్రావణ్ హైస్కూల్ హెచ్ఎం రామారావు కుమార స్వామి తల్లులు ఆశా వర్కర్ రమ మల్లపూర్ అంగవాడి టీచర్ ఆదేపు అరుంధతి నర్సింగాపూర్ అంగన్వాడి టీచర్లు విజయ శంకరమ్మ గర్భిణీ స్త్రీలు బలంతలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పోల్గొన్నారు.

# మల్లారం కొడిముంజా అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం పక్వాడ్ ఉత్సవాలు




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ నిర్మల అంజమ్మ ఆదేశాలకు మల్లారం 2 కొడుముంజ అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్ష ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు వారికి పోషణ విలువ చేసే ఆహార పదార్థాలు సమ్ మమ్ పిల్లల కు ఇవ్వాలి అన్నారు పోషకాలు మరిము తక్కువ బరువుతో ఎక్కువ బలాన్ని ఇచ్చే ఆహార పదార్థాలు గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పిల్లల ఎదుగుదల తక్కువ ఉన్న వాళ్లకు బరువులు కొలతలు నిర్వహించారు పోషణ విలువ పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు బాలంతలు తీసుకోవాలి అని అంగన్వాడి టీచర్లు తెలిపారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మినరసవ్వ. లక్ష్మి ఆశ వర్కర్లు హెల్త్ సిబ్బంది గర్భిణి స్త్రీలు బాలింతలు ఆయలు పిల్లలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా తరలిరానున్న ప్రజలు కార్యకర్తలు

**ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం**

**మాజీ ఎంపీ శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శివారులో ఈనెల 27 న నిర్వహించనున్న గులాబీ పార్టీ పాతికేళ్ళ భారీ బహిరంగ సభకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు శనివారం ఎల్కతుర్తి బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించారు గులాబీ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు గులాబీ కార్యకర్తలు తరలిరానున్నట్లు వినోద్ కుమార్ గారు తెలిపారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వినోద్ కుమార్ పేర్కొన్నారు భారీ బహిరంగ సభ దిగ్విజయం కావడం ఖాయం అని అన్నారు తెలంగాణ రాష్ట్రం తెస్తామని చెప్పి తెచ్చి చూపించి తొమ్మిదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామీగా నిలిపిన ఘనత తమ అధినేత కెసిఆర్ గారికి దక్కుతుందని వినోద్ కుమార్ గారు వివరించారు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలు అయిందని ఆయన అన్నారు ప్రజా క్షేత్రంలో గెలుపు ఓటములు సహజం అని ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి వస్తామని ఈ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలనకు వచ్చిన వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# సిఎస్ఐ చర్చి మహా దేవాలయం నుండి రన్ ఫర్ జీసస్



**చర్చి ప్రెజిబిటరీ ఇంచార్జ్ డాక్టర్.టి.శాంత య్య**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 19:

మెదక్ పట్టణంలో ప్రసిద్ధిగాంచి న చర్చి నుండి రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి న క్రైస్తవులు.ముందుగా సి ఎస్ ఐ చర్చి ప్రెజిబిటరీ ఇంచార్జ్ టి.శాంతయ్య ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే తర్వాత శనివారం రోజు ఉదయం జరుపుకునే రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమాన్ని ప్రారంభిం చాడు.ఈ కార్యక్రమంలో సంఘ కాపర్లు గంట సంపత్,జాయ్,బాని, యువత అధ్యక్షులు అనిల్ తదితర యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దారి మధ్యలో కాసేపు యువతి యువకులు నృత్యాలు చేస్తూ యేసయ్యను ఆరాధిస్తూ మెదక్ పాత బస్టాండ్ వరకు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకున్నారు.మరి రేపటి రోజున ఆదివారం నాడు ఈస్టర్ వేడుకల సందర్భంగా ఆదివారం ఉదయం ఐదు గంటలకే ప్రార్థనలు మొదలవు తాయని ప్రెజిబిటరీ ఇంచార్జి శాంతయ్య తెలిపారు.

# సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు

**ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు**

**భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 19:

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శనివారం శివంపేట మండలం రైతు వేదికలో భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం – 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని,సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు.భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్‌కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని,ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించా ల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధ రించిందని వివరించారు.భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు.ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా,ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగు తాయని తెలిపారు.భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడ నున్నాయని తెలిపారు.భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు,ఇతర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఆమోదంతో పంపిన బిల్లులు మూడు నెలలకు మించి పెండింగ్లో ఉండరాధన్న సుప్రీంకోర్టు తీర్పు అమలు జరుగునా ?

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం**

**కుంటి సాకులతో బీసీ రిజర్వేషన్ బిల్లులు తిరిగి రాకుండా బీసీ సంఘాలు చూడాలి**



బీసీలకు స్థానిక సంస్థలలో, విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర గవర్నర్ గారి ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులలో జాప్యం చేయకుండా ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా లేని పోని కుంటి సాకులు చూపకుండా చట్టబద్ధంగా శాస్త్రీయంగా పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదించి,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చి 42 శాతం రిజర్వేషన్లతో త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరారు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో జాప్యం జరిగితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగునని,గత ఏడాది నుండి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడం తో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటు పడుతుందని గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమ లు చేస్తూ అనుకూలంగా బీసీ రిజర్వేషన్ బిల్లులను చట్టబద్ధంగా ఆమోదించి త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని పొలాస నరేందర్ ప్రభుత్వాలను కోరారు బీసీలకు రాజకీయాల్లో సముచిత స్థానం భాగస్వామ్యం కల్పించాలని గత కొన్ని దశాబ్దాల నుండి బీసీ వర్గాలు గొంతెత్తి రాజకీయాల్లో బీసీల్లో వారి స్థానాన్ని గుర్తించుకునే దిశగా చైతన్యం కనపడడం వలన ఈ రోజు అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తున్నాయని ఇది బీసీలకు శుభపరిణామం అని నరేందర్ అన్నారు.కేవలం స్థానిక సంస్థల్లోనే కాకుండా దేశ జనాభాలో సుమారు 60 శాతం ఉన్న బీసీలు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని రోజు రోజుకు బీసీ నినాదం బలపడుతుందని బీసీలు రానున్న ఎన్నికల్లో కీలకమైన శక్తిగా మారుతారని నరేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, ఎలాంటి అవరోధాలు సృష్టించకుండ అన్ని రాజకీయపార్టీలు ఐక్యమత్యంతో ఏకాభిప్రాయంతో సమన్వయంతో బీసీ బిల్లుల ను చట్టబద్ధంగా ఆమోదించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు. బిల్లులు ఆమోదం పొందే వరకు బీసీ సంఘాలు అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకు నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# కుటుంబ సమేతంగా శ్రీరాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి.గీతే కుటుంబ సమేతంగా వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. వారికి ఆలయంలో అర్చకులు స్వస్తితో స్వాగతం పలికి దర్శనానంతరం అద్దాల మండపంలో ఆలయ ఈవో కె.వినోద్ శేష వస్త్రాలు మరియు ప్రసాదం అందజేయగా వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఎస్పీ స్వామి వారికి ప్రీతి పాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు ఇచ్చట వేములవాడ సిఐ వీరప్రసాద్ రమేష్ సిఆర్ఎఫ్సి కరణ్ సింగ్ ఆలయ సిబ్బంది పూజారులు ఉన్నారు.

# ముంబై పర్యటనలో ప్రభుత్వ విప్ "ఆది"




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**"గాన లహరి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ "**




మహారాష్ట్ర ముంబై పర్య టనలో ఉన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేముల వాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వయంకృషి ఫౌం డేషన్ వారి ఆధ్వర్యంలో మంబైలోని ప్రభదేవి ప్రాం తంలోని రవీంద్ర నాట్య మందిర్ లో ఏర్పాటు చేసిన పల్లె పాటలు గానలహరి కార్యక్రమంలో ప్రముఖ బాలీవుడ్ కమెడియన్ జానీ లివర్ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న సింగర్ మధు ప్రియ గార్లతో కలసి పాల్గొన్నారు వారిని స్వయం కృషి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు ఇక్కడ తెలుగు వారు ఆది శ్రీనివాస్ తో ఆప్యాయంగా మాట్లాడి సరదా గా గడిపారు.

# పాజుల్ నగర్‌లో కిడ్నీ మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో శనివారం నిర్వహించిన కిడ్నీ మెడికల్ క్యాంపును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత సందర్శించారు. క్యాంపులో 105 మందికి పరీక్షలు నిర్వహించగా అనుమానిత 10 మందిని గుర్తించి వారి రక్త నమూనాలను సేకరించి తెలంగాణా డయాగ్నొస్టిక్‌కి పంపించామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులు రాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫ్యూరిఫిడ్ గోరు వెచ్చని నీరు తాగాలని సూచించారు ఈ మెడికల్ క్యాంపు లో డా.లహరి డా.విశ్వేశ్వర్ డా.మధు ప్రవంచ డా.ప్రసూనా బాలయ్య గంగంరాజు రాజయ్య సూపర్ వైజర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## భద్రేశ్వర దేవాలయంలో అన్నదానం చేసిన శుభప్రద్ పటేల్

**- స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్**





**తాండూరు / ఏప్రిల్ 19 :**
తాండూరులో వెలసిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఉత్సవాల్లో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు స్వయంగా శుభప్రద్ పటేల్ వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ భద్రేశ్వర స్వామి జాతరలో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భద్రేశ్వర స్వామి ఆశీస్సులతో తాండూర్ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు శుభప్రద్ పటేల్ తెలుపారు. ఈ కార్యక్రమంలో , జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఆలయ ఈవో శేఖర్ గౌడ్, ఆలయ చైర్మన్ పటేల్ కిరణ్ , పూర్వ చైర్మన్ బంటారం సుధాకర్, వీరశైవ సమాజ ప్రెసిడెంట్. ఆర్ బస్వారాజ్ , వాలి శాంత్ కుమార్, జొన్నల బస్వారాజ్ ,విజయకుమార్ ,మాజీ కౌన్సిల్లోర్లు సోమశేఖర్ , గుండప్ప , శ్రీధర్ , గంజ్ అసోసియేషన్ నాయకులు రాంరెడ్డి , శంకర్, బాల్ రాజ్ గౌడ్, విశ్వనాథం , వీరశైవ యువ దళ్ ప్రెసిడెంట్ శశాంక్ , చందు , శ్రావణ్, వినోద్, రామకృష్ణ, శ్రీనివాస్, నాయకులు పటేల్ విజయ్ కుమార్ , సుదర్శన్ గౌడ్ , లక్ష్మణ్ చారీ , శుభప్రద్ యువసేన సభ్యులు విజయ్, హరీష్ నరేష్ గౌడ్, చందు పటేల్ , నరేందర్ గౌడ్ నవీన్ మనోహర్ , రాము నాయక్ , రవీందర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, పలు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భద్రేశ్వర స్వామి పల్లకిసేవా





**తాండూరు / ఏప్రిల్ 19 :**



తాండూరు పట్టణంలోని కొలువుదీరిన శ్రీ భాగివి భద్రేశ్వర దేవాలయ జాతర బ్రహ్మోత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పల్లకి సేవలో పాల్గొని పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలలో స్వామి వారిని ఉచ్చాయి పల్లకి సేవ లో దేవాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా రాచ్చన్న దేవాలయం వరకు అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాల మధ్య భజన కీర్తనలతో భద్రేశ్వరుడు ఊరేగించారు. వీరశైవ సమాజం పెద్దలు పుర ప్రముఖులు దేవాలయ కమిటీ అధ్యక్షులు పటేల్ కిరణ్ కుమార్ ,ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతర బ్రహ్మోత్సవాలు కొనసాగిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలను చూసేందుకు పట్టణ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో మేలుకొని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య సంగం కార్పొరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత, పట్లోళ్ల బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఏ ఎల్ సీనియర్ ఉద్యోగి జాతీయ బ్యాట్మెంటన్ టీం కెప్టెన్ జీవీ రమణ యాదవ్ పదవి విరమణ

**శేరిలింగంపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి**



ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు కొంటుముకుందం చంద్రమౌళి బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బృందం. పాల్గొన్నారు. తేదీ 18 ఏప్రిల్ 20 25 నేషనల్ బ్యాట్మెంటన్ కెప్టెన్ హెచ్ ఏ ఎల్ సీనియర్ ఎంప్లాయ్ జీవీ రమణ యాదవ్ పదవి విరమణ మహోత్సవ సన్మాన కార్యక్రమం హెచ్ ఏ ఎల్ కమ్యూనిటీ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు కొంటూ ముకుందం బృందం రమణ యాదవ్ ని ఘనంగా శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు హెచ్ ఏ ఎల్ యూనియన్ నాయకులు అనేకమంది ప్రసంగించడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత రమణ అన్న యువతను బ్యాట్మెంటన్ కాకుండా అన్ని గేమ్స్‌లో ట్రైనింగ్ ఇవ్వాలని బ్యాట్మెంటన్ శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది. రమణ యాదవ్ కుటుంబంతో పిల్లపాపలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఆనందకర వాతావరణంలో భవిష్యత్తులో జీవించాలని భగవంతుని కోరుతూ రమణ ని నివేదించడం జరిగింది. కొంటూ ముకుందం మాట్లాడుతూ కుటుంబంతో ఆనందంగా చల్లగా భావి జీవితం గడపాలని కోరుతూ యువతకు వ్యాయామం సైడు గేమ్స్ సైడ్ వచ్చునట్లు శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు. శ్రీతమ్మ చంద్రమౌళి గారు సహచరులు తమ సందేశంలో భవిష్యత్తులో ఎంతోమందిని క్రీడాకారులను తయారు చేయాలని బ్రతికున్నంత కాలం సమాజానికి ఏదో ఒకటి చేస్తూ మంచి పేరు సాధించాలని కోరడం జరిగింది. ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు రమణ కి సన్మానించిన కార్యక్రమం సందర్భంగా ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో పిల్ల పాపలతో సంతోషంగా ఉంటూ భవిష్యత్తులో వ్యాయామం రూపంలో ఆటల పాటలతో యువతను శిక్షణ ఇవ్వాలని విన్నవించుకున్నారు ముఖ్యంగా యువత సినిమాలు షికార్లు సెల్ ఫోన్ లోనే బ్రతుకుతున్నారు కాబట్టి వారికి గేమ్స్ స్పోర్ట్స్ లాంటివి ఇంట్రెస్ట్ వచ్చినట్లు శిక్షణ ఇవ్వాలని మనవి చేశారు. మోహన్ రమణని ఉద్దేశించి కుటుంబ సభ్యులు మీరు భగవంతుడి దయ వలన ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని బావి జీవితం కూడా హెచ్ఏల్లో మాదిరిగా ఉన్నతంగా మంచి పేరు తెచ్చుకోవాలని నివేదించడం జరిగింది. తదుపరి హెచ్ ఏ ఎల్ ఉద్యోగ సంఘాలు సీనియర్ ఎంప్లాయిస్ మహిళా మణులు బంధువులు కుటుంబ సభ్యులతో రమణ వారి కుమారుడు కోడలు చంటి పాపలతో సంతోషంగా వేదిక ను అలంకరించారు. బ్యాడ్మింటన్ గేమ్ కూడా శాంపిల్‌గా రమణ సంతోషం కోసం చీకట్ల... లైట్ ల మధ్యన నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బేరి రామచందర్ యాదవ్ కొంటూ ముకుందంఅన్న మోహన్ చంద్రమౌళి హరికృష్ణ మిత్రులు యువ రాష్ట్ర బీసీ నాయకులు పట్లూరి కృష్ణమోహన్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుంటూ సుమన్ , చంద్రశేఖర్ యాదవ్ , చేతి రెడ్డి శ్రీకాంత్ రెడ్డిహెచ్ ఉద్యోగస్తులు అభిమానులు మహిళలు పెద్దలు అందరూ పాల్గొని రమణని ఘనంగా సన్మానం చేసి ఇంటికి పంపించడం జరిగింది.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- కొనుగోలు కేంద్రాలతోనే మద్దతు ధర**

**- వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





**తాండూరు / ఏప్రిల్ 19 :**
దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం యాలాల, విశ్వనాథ్ పూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్నరకం వడ్లకు సర్కారు రూ.500ల బోనస్ కూడా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, దారాసింగ్, యాలాల పీఏసీఎస్. చైర్మన్ సురేందర్ రెడ్డి, పలువురు నాయకులు, రైతులు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ ప్రధాన న్యాయమూర్తి కుమారి ప్రేమలత





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి బదిలీపై గద్వాల్ జిల్లాకు ప్రధాన న్యాయమూర్తిగా వెళుతున్న సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదం అందజేశారు ఇక్కడ ఆలయ పర్యవేక్షకులు శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న గౌరవ న్యాయమూర్తి డి.వెంకటేష్
కరీంనగర్ జిల్లా గౌరవ న్యాయమూర్తి ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ శ్రీ డి.వెంకటేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా కు బదిలీ పై వచ్చిన సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర



**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఏప్రిల్ 19:**

జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో,1వ, డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ లోని ఒడియా క్యాంపు నుండి గంగపుత్ర కాలనీ వరకు గడప గడపకి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ప్రజల యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలిస్తూ పథకాలు అందినవి, అందనివి ప్రతిదీ ప్రొఫార్మాలో వ్రాసుకుంటూ కాంగ్రెస్ పార్టీ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఏ విధంగా అభివృద్ధి కోసం నిధులను నియోజకవర్గానికి తీసుకు వస్తున్నాడు అనేది ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు



ఈదునూరి హరిప్రసాద్, 1వ, డివిజన్ ఇన్చార్జ్ సలీం బేగ్, 1వ, డివిజన్ అధ్యక్షులు బొద్దుల శంకర్, 1వ, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు నామాల కుమార్, రామగుండం పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి వెంకటస్వామి, అప్పాసి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాళికాదేవి ఆలయచైర్మన్‌గా బస్వారాజ్

**- నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు / ఏప్రిల్ 19 :**
తాండూరు పట్టణంలోని శ్రీ కాళికదేవి దేవాలయ చైర్మన్ గా పి. బస్వారాజ్ ఎంపిక అయ్యారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించి, సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన చైర్మన్ బస్వరాజ్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఆలయ చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సినీయర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపిన రవి కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
అనునిత్యం పేద ప్రజలకు అండగా ఉంటూ రాజకీయంలో అజాత శత్రువుగా అంచలంచలుగా ఎదుగుతూ, మంచి పేరు ప్రతిష్టలు పొందుతున్న మిత్రుడు, శ్రేయోభిలాషి వడ్డేపల్లి రాజేశ్వరరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.

## 27వ వార్డులో బిజెపి కార్యాలయం ప్రారంభించిన ప్రతాప రామకృష్ణ





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ వార్డు ఇన్చార్జి రేగుల శ్రీకాంత్
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోనీ భారతీయ జనతా పార్టీ 27వ వార్డులో ఆఫీసు ప్రారంభోత్సవం. వేములవాడ పట్టణంలో వార్డువార్డుల పార్టీ ఆఫీసు ప్రారంభవస్థలో భాగంగా భగవంతరావునగర్ 27వ వార్డులో రేగుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆఫీస్ ప్రారంభించుకోవడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయడానికి వార్డువార్డుల పార్టీ ఆఫీసులు ప్రారంభించుకోవడం జరుగుతుంది రానున్న మున్సిపల్ ఎన్నికలలో జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేస్తున్నామని తెలియజేశారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రతాపరామకృష్ణ గారు మాట్లాడుతూ భగవంతు రావు నగర్ గత 20 ఏళ్లుగా బిజెపికి మద్దతుగా ఉంటున్న వార్డులో పార్టీ ఆఫీస్ ప్రారంభించుకొని మరింత బలోపేతం చేసుకోవడం జరుగుతుందని తెలియజేశారు రేగుల శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపల్ జెండా ఎగరవేయడానికి నా వంతుగా బలవంతరావు నగర్ నుంచి పార్టీకి పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి బిజెపి ఆఫీస్ ప్రారంభించుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి పిన్నింటి హన్మండ్లు గుడిసె మనోజ్ రేగుల రాజ్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు కార్యదర్శులు యువమోర్చా అధ్యక్షులు ఓబీసీ మోర్చా కమిటీ సభ్యులు కిషన్ మోర్చా అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం

## గర్భిణీలు సరైన సమతుల ఆహారం తీసుకోవాలి: సూపర్వైజర్ పరిమి రజిని



నీలగిరి వార్త/ ఏప్రిల్ 19/ మిర్యాలగూడ ప్రతినిధి: శంకర్

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం బుగ్గ బావి గూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ గర్భిణీలు సరైన సమతుల ఆహారం తీసుకోవాలని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ మాత్రలు వేసుకోవాలని రెండు గంటలు మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలని గవర్నమెంట్ ఆసుపత్రిలో డెలివరీ చేసుకోవాలని గర్భవతులకు తెలియజేసి సామూహిక శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. గర్భవతులు ప్రతిరోజు చిరుధాన్యాలు పప్పులు పాలు పండ్లు ఆకుకూరలు కూరగాయలు తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని ,హెల్త్ సూపర్వైజర్ శాంత ఎఎన్ఎం శైలజ, కవిత, అంగన్వాడీ టీచర్స్ రోజా, శశికళ ,సోమాచారి ఆశా వర్కర్ లక్ష్మి తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్స్ - 2025లో జయ విద్యార్థుల విజయభేరి




నీలగిరి వార్త, సూర్యాపేట:-

శనివారం నాడు విడుదలైన జె.ఇ.ఇ మెయిన్స్-2025 పరీక్షా ఫలితాలలో జయ జూనియర్ కళాశాల నుండి అన్ని క్యాటగిరి ర్యాంకులతో కలిపి 58 మంది ఐ.ఐ.టి. జె.ఈ.ఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారని జయ కాలేజ్ యాజమాన్యం తెలిపారు. కన్నా ఉజ్వన్ గణితంలో 99.969 పర్సంటైల్ సాధించాడని, జయ జూనియర్ కళాశాలలో జరిగే అత్యుత్తమ ప్రోగ్రామ్ మరియు అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనతో ఈ ఫలితాలు సాధించగలిగామని కళాశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. జి.తేజశ్రీ ఆల్ ఇండియా 1622 ర్యాంకు, కె.ఉజ్వన్ ఆల్ ఇండియా 2254 ర్యాంకు, వి.బిందుమాధవి ఆల్ ఇండియా 2541ర్యాంకు, సి.హెచ్.హన్షితశ్రీ ఆల్ ఇండియా 2651 ర్యాంకు, బి.శివమణి ఆల్ ఇండియా 2769 ర్యాంకు, జె.మేనక ఆల్ ఇండియా 8319 ర్యాంకు, డి.జగదీష్ రాజు ఆల్ ఇండియా 9498 ర్యాంకు, పి.ప్రేమ్ చంద్ ఆల్ ఇండియా 9863 ర్యాంకు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థులను మరియు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ మరియు డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు.

# కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం: పసునూరి యుగేందర్ రెడ్డి

## సొసైటీ ఆధ్వర్యంలో 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని మాజీ జెడ్పిటిసి సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. కొండమల్లెపల్లీ పట్టణానికి చెందిన నల్గొండ రోడ్డులో నివాసముంటున్న మహమ్మద్ జామిన్ అలీ-జరీనాల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ దృష్టికి రావడంతో యుగేందర్ రెడ్డి గారి తో కలిసి శుక్రవారం ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి లో కొంతమంది యువకులు కలిసి సమూహంగా ఏర్పడి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ని ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు, చనిపోయిన నిరుపేద కుటుంబాలకు తమవంతు ఆర్థిక సహాయంగా ఉపయోగపడుతూ, రక్తదాన కార్యక్రమాలు వంటివి చేపట్టడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని సూచించారు. మీరు చేసే సేవా కార్యక్రమాలలో తాను కూడా పాలుపంచుకుంటానని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, కూన భానుచందర్, సభ్యులు అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, దండు రవికుమార్, గ్యార యాదగిరి, ఆర్కే, కుందారపు సాయి, సురేష్, అందుగుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు..

## మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైనటువంటి దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్ శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తుల కు తీర్థ ప్రసాదాలను అందజేశారు . భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేసిన బిజెపి నాయకులు



నీలగిరి వార్త/ ఏప్రిల్ 19 / నల్గొండ జిల్లా ప్రతినిధి:శంకర్

వేములపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ల పై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ అంజని కుమార్ ల దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ముద్దాయిగా ఉన్న నాయకులను కాపాడు కోసం కాంగ్రెస్ నాయకులను ఈ డి ఆఫీసుల ముందు ధర్నా చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఎటువంటి అవినీతికీ తావు లేకుండా గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ గారి ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారిపై అడ్డగోలుగా నిందించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని, కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ అంజన్ కుమార్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు అయినా ఆరు గ్యారెంటీలు అమలు చేయు చాతకాక డైవర్షన్ రాజకీయాలకు తెరలేపింది. దేశ ప్రధానిపై అనుక్ష వాక్యాలు చేయడం ప్రధానమంత్రి పదవిని అవమానించడం అని, విద్వేషాలు రెచ్చగొట్టడం, చట్టాలను ధిక్కరించడం వంటి చర్యలకు పాల్పడిన అద్దంకి దయాకర్ అంజన్ కుమార్లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ కార్యదర్శి పెదమాం ప్రసాద్, దళిత మోర్చా జిల్లా నాయకులు సోమయ్య, యువ మోర్చా నాయకులు మల్లికాంటి రమేష్ నిమ్మనాగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, బిజెపి నాయకులు కందాటి రమేష్ రెడ్డి మజ్జిగపు రామ్ రెడ్డి,పెదమాం వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, సతీష్, దుర్గ, ప్రదీప్, లింగరాజులు పాల్గొన్నారు.

# గోగువారిగూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం

## గర్భిణీలు బాలింతలు కూల్డ్రింక్స్ లాంటివి తీసుకోకూడదు : టీచర్లు ఝూన్సీ రాణి, మల్లేశ్వరి

నీలగిరి వార్త/ ఏప్రిల్ 19/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్



మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో గల చిల్లాపురం సెక్టార్ పరిధిలోని గోగువారి గూడెం అంగన్వాడి కేంద్రాల పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం ను ప్రాజెక్టు సిడిపిఓ మమత, సూపర్వైజర్ వాణి, ఆదేశానుసారం షెడ్యూలు ప్రకారం పోషణ పక్షంలోని భాగంగా పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ అక్కడకు విచ్చేసిన గర్భిణీ బాలింతలకు మరియు లబ్ధిదారులకు వివిధ రకాల పౌష్టికార ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా చిరుధాన్యాల ఉపయోగించి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని ఆహార భద్రత పాటించాలని చెప్పడం జరిగింది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పౌష్టికార ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీలు బాలింతలు తగు నియమాలు పాటిస్తూ సమతుల్ ఆహారాన్ని తీసుకుంటూ రోజువారి జీవితంలో చిరుధాన్యాలను ఒక భాగంగా చేసుకొని కూల్ డ్రింక్స్ లాంటివి తీసుకోకూడదని అలాగే పిల్లలకు జంక్ ఫుడ్స్ తినే అలవాటు మానిపించాలని వాటి వలన కలిగే నష్టాలను వివరించారు. నిత్యజీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అధిక ప్లాస్టిక్ వినియోగం వలన క్యాన్సర్ తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బంధన కంటి ఝూన్సీ రాణి, జంగమల్లేశ్వరి, ఏఎన్ఎంలు పద్మ, జ్యోతి, రజినీకాంత్, ఆశా వర్కర్, శకుంతల, హెల్పర్స్, గర్భిణీలు బాలింతలు, కిషోరబాలికలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే వేడుకలను విజయవంతం చేయండి



## ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య

నీలగిరి వార్త,హుజూర్ నగర్

మేడే వేడుకలు విజయవంతం చేయాలని ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య ఒక ప్రకటనలో కోరారు.శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పట్టణంలో అడ్డ కూలీల సెంటర్ నందు ఐ ఎన్ టి యు సి అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నన్నేపంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకునే పండుగ మేడే అని అన్నారు. కార్మిక హక్కుల కోసం పోరాడిన మహనీయులను స్మరించే రోజే మేడే అని అన్నారు.నేరేడుచర్ల పట్టణంలో వచ్చే మేడే ని ఐ ఎన్ టి యు సి అనుబంధ యూనియన్లు అన్ని పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు ఇంజమూరి మల్లయ్య, కోశాధికారి సందీప్,జనరల్ సెక్రటరీ కుర్రి వెంకన్న,అమరారాపు శ్రీరాములు,మహేష్, వెంకటేష్,వేణు,జ్ఞానేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్

## యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గుండ్లపల్లి శ్రీనివాస్





నీలగిరి వార్త, హుజూర్ నగర్

శ్రీ కంచి కామకోటి పీఠం శంకరాచార్య స్వాముల వారిచే స్థాపించబడి,30 సంవత్సరములకు పైగా నిర్వహిస్తున్న శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వమహావిద్యాలయం - డీమ్డ్ యూనివర్సిటీ లో 2025-26 వ, సంవత్సరానికి గాను ఇంజనీరింగ్, ఆయుర్వేదం,మేనేజ్ మెంట్,ఇతర యూజీ -పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమైనవి. ప్రవేశాలకు సంబంధించిన స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ సమావేశం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి ఎన్ సి ఎల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ) వైస్ ఛాన్సలర్ జి. శ్రీనివాస్, విశ్వ విద్యాలయ ఫ్యాకల్టీ డాక్టర్. దండిభొట్ల నాగేశ్వరరావు పాల్గొని యూనివర్సిటీ సంబంధమైన వివరాలను తెలియజేశారు. ఎన్ సి ఎల్ కంపెనీ హెచ్ ఆర్ సతీష్ కుమార్, మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ చెన్నూరు విజయ్ కుమార్,కమిటీ అధ్యక్షుడు చెన్నూరు మట్టపల్లి రావు,పుర ప్రముఖులు ఈనాడు పత్రికా ప్రతినిధి హనుమత్ ప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపక బృందం,పెద్ద సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యూనివర్సిటీలో కంచి కామకోటి పీఠం ఆచార్యుల ఆశీర్వాదంతో వారి ఉన్నత ఆశయాలకు అనుగుణంగా భావి భారత పౌరులను తీర్చిదిద్దే విధంగా వ్యక్తిగత శ్రద్ధ,క్రమ శిక్షణ, విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతుందని, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా మెరిట్ స్కాలర్షిప్ విధానంలో విద్యార్థులకు ప్రవేశాలు ఉంటాయని,శాకాహార భోజనం, జిమ్,ఆధునిక క్రీడాస్థలం,విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా చక్కని వసతి సౌకర్యాలు,ఆకర్షణీయమైన ప్లేస్మెంట్స్, అధునాతన పరిశోధనావకాశాలతో పాటు ఇప్పటికే చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల తోబుట్టువులకు ప్రత్యేక తగ్గింపు ఫీజులు ఉంటాయనీ తెలియజేశారు.

ఫ్యాకల్టీ డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కంచి యూనివర్సిటీ మద్రాసు నగరానికి దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో, తిరుపతికి వంద కిలోమీటర్ల దూరంలో నెలకొని ఉన్నదని, యూనివర్సిటీ అంతటా తెలుగు వాతావరణం ఉంటుందని తెలుపుతూ యూనివర్సిటీలో నడపబడుతున్న వివిధ కోర్సులను గురించిన వివరాలు,అప్లై చేసుకునే విధానం,ప్లేస్మెంట్ ఇతర అవకాశాల గురించిన వివరాలను అందించారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు ఫోనుద్వారా కూడా తక్షణమే అడ్మిషన్ కూడా కల్పించబడుతుందని, హుజూర్ నగర్,మట్టపల్లి,సూర్యాపేట పరిసర ప్రాంత విద్యార్థినీ,విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని వక్తలు విజ్ఞప్తి చేశారు.(సదరు సమావేశానికి హాజరు కాలేని వారు కంచి యూనివర్సిటీ వెబ్ సైట్ %ఖఖఖ.ఝఅఎష్ట్రఱబఅఱజ.ఖఎ.ఱఅ% ను సందర్శించాలని,ఆన్లైన్లో అప్లికేషన్ ఏ విధంగా పూర్తి చేయాలి,మార్కుల ఆధారంగా తగ్గింపు ఫీజు ఎంత మొదలైన సమాచారం కోసం యూనివర్సిటీ కార్యాలయం 9629032323, 9629001144,8098001630 (ఆయుర్వేద కోర్సు) నంబర్లను, మరిన్ని వివరాల కోసం డాక్టర్ దండిభొట్ల నాగేశ్వరరావు (9655035217)ని సంప్రదించాలని కోరారు.

# భూభారతి చట్టం రైతులకు చుట్టం లాంటిది

## నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి





నీలగిరి వార్త/ పెదవుర/ ఏప్రిల్ 19

భూభారతి చట్టం నిజంగా రైతులకు చుట్టమని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీ రెడ్డి అన్నారు తెలంగాణ భూభారతి చట్టం ( భూముల హక్కుల రికార్డు-2025) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా శనివారం నల్గొండ జిల్లా పెద్దవూర మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్ మరియుముఖ్యఅధికారులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



నీలగిరి వార్త, సూర్యాపేట:-

జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాల ఏజీఎం సోమిరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రకాష్ శనివారం తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు కె.కార్తీక్ ఆల్ ఇండియా 458వ ర్యాంక్, జీ.రుత్విక్ సాయి ఆల్ ఇండియా 1070వ ర్యాంక్, ఎం.శ్రవణ్ కుమార్ ఆల్ ఇండియా 1070వ ర్యాంక్, బి.రిషికేశ్ ఆల్ ఇండియా 3962వ ర్యాంక్ ను సాధించినట్లు తెలిపారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అన్ని కేటగిరిలలో తమ కళాశాల విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

గుడ్ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని శనివారం దేవరకొండ క్రిస్టియన్స్ ఎమినేట్ పాస్టర్స్ అండ్ లీడర్ ఫెలోషిప్ మిరాకిల్ వర్కర్స్ పాస్టర్స్ మల్లేపల్లి ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని ఎంపీ జోయాన్ చర్చి కమాన్ వద్ద "రన్ ఫర్ జీసస్" కార్యక్రమాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ తత్వం బోధించిన దయామయుడు, సిలువపై యేసు క్రీస్తు త్యాగం మహోన్నతమైనదని ఎమ్మెల్యే అన్నారు. కరుణామయుడి జీవితం మానవాళికి అందించిన సందేశమని, ప్రభు యేసు త్యాగాన్ని స్మరిస్తూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆధ్యాత్మిక శాంతి కలగాలని ప్రార్థించారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోనేరు ప్రభు ప్రసాద్, ఐడి సోలేమాన్ రాజు, అమృతం పాస్టర్ ,ఎస్ డి .జాన్, క్రిస్టఫర్ పొట్ట ఆదాం, టీ డబ్ల్యూ అలెగ్జాండ్, ఐడి. ప్రసన్నకుమార్ ,ఐడి .జాన్సన్, విజయ్ కుమార్, లీడర్స్ విశ్వాసులు లతోపాటు నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మారపాకుల సురేష్ గౌడ్. వైయస్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## మల్లీశ్వరి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి :- కొమ్ము గణేష్



చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్

నల్గొండ జిల్లా నిడమనూరు మండలం బక్కవంతలపాడు గ్రామానికి చెందిన మల్లీశ్వరి నిమ్స్ హాస్పిటల్లో నర్సుగా పని చేస్తున్న దళిత వర్గానికి చెందిన ధర్మారపు మల్లేశ్వరినీ అదే గ్రామానికి చెందిన జాన్ రెడ్డి పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా వాడుకొని పెళ్లి చేసుకోవాలని అడిగితే తక్కువ కులం అని ఇంట్లో ఒప్పుకోవటం లేదని మరో అమ్మాయిని పెళ్లి చేసుకునీ మల్లేశ్వరిని మోసం చేసిన జాన్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తోపాటు మర్డర్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సామాజిక కార్యకర్త కొమ్ము గణేష్ డిమాండ్ చేశారు. శనివారం చండూరు మండలం కొండాపురంలో మీడియాతో మాట్లాడారు విషయం తెలుసుకున్న మల్లేశ్వరి పెద్దలకు చెప్పడంతో ఆ పెద్ద మనసులో నువ్వు ఒక తక్కువ కులం దానివని అతడు ఇంతకుముందే వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని ఇక నువ్వు జానారెడ్డిని వదిలేయాలని ఫోన్లో చేసి బెదిరించడంతో ఎటు దిక్కు తో తన పరిస్థితిలో ఆత్మహత్య చేసుకుందనీ అన్నారు. హత్యకు కారణమైన మల్లీశ్వరి సూసైడ్ నోట్లో సూచించిన పేర్లను ఫోన్ చేసి ఆత్మహత్యకు ప్రేరేపితమైనటువంటి కారకులపై కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

# నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి





హనుమకొండ నీలగిరి వార్త.
నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు. ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ హనుమకొండ రాంనగర్ లోనీ తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ చేరుకుని తమ సమస్యలను కొండా మురళి గారికి విన్నవించారు. వారి సాధకబాధకాలను సహృదయంతో విన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేధి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అవసరార్థులు పలుమార్లు అధికారులు ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కొండ మురళీధర్ రావు అధికారులను ఆదేశించారు..
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని కొండా మురళీధర్ రావు ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కొండా మురళి స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని మీకు ఎలాంటి ఆపద సమయాల్లో నైనా కొండా దంపతులు మీకు అండగా ఉంటారని కొండా మురళిఈసందర్భంగావారికి భరోసానిచ్చారు.

# ఎస్సీ / ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ నీలగిరి వార్త.
హనుమకొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల వివిధ బార్ అసోసియేషన్ల నుండి బార్ ఎలక్షన్లలో గెలిచినటువంటి న్యాయవాదులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సన్మానం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యల పై స్పందిస్తూ 41 సిఆర్పిసి విషయంలో పార్లమెంట్ దృష్టికి తీసుకు వెళ్తానని, స్థానికంగా న్యాయవాదులకు కావలసినటువంటి హౌస్ ప్లాట్స్ మరియు జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ లాంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తప్పకుండా అందించేటట్లు చూస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతి అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లావుడే సిద్దు నాయక్, హనుమకొండ బార అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, కొండపాకల కృష్ణ, నాగభూషణం, బండి మొగిలి, భాగ్యమ్మ, ముఖేష్ రమేష్ నాయక్ తదితర న్యాయవాదులంతా పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లలే - దేశ సంపద



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
ఏప్రిల్ 2025,8 నుంచి ఏప్రిల్ 22 వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా40డివిజన్ సి ఆర్ సి బిల్డి %శీ%గ్ నందు ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు సిడిపిఓ విద్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి హాజరై పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ అని తెలిసినప్పటినుండి బిడ్డ రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు పోషణ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని తెలిపారు.తల్లుల రక్తహీనతకు గురికాకుండా ఐరన్ కు సంబంధించిన ఆహార పదార్థాలు నువ్వులు, బెల్లము ఆకుకూరలు పాలు మొదల గు ఆహార పదార్థాలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు 180 ఐరన్ మాత్రలు తీసుకోవాలని మొదటి వెయ్యి రోజుల ప్రాధాన్యత పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది .
స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు తల్లి పిల్లలు ఆరోగ్యం కోసము పని చేస్తున్నప్పుడు హక్కుదారులు కూడా ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గర్భిణీ ఆహ్వానము, అన్నప్రాసన పోషణ పక్షం ప్రతిజ్ఞ చేయించటం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోషాల పద్మ పల్లం పద్మ గుండు చందన మెడికల్ ఆఫీ సర్ సుధా సూపర్వైజర్లు బత్తిని రమాదేవి ఆశాదేవి రమ మాధవి కార్తీక్ డిసి జోష్ణ అంగన్వాడీ టీచర్లు ఆయాలు పర్యవేక్షణ కమిటీ సభ్యులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయం ముందు జెకే ఓసి నిర్వాసితుల ధర్నా




ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 19:
ఇల్లందు పట్టణంలో జేకే ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా నాడు ప్యాకేజీ అందక నష్టపోయిన నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం నిర్వాసితులలో కొంతమందికి జేకే క్వార్టర్స్ లో నివాసం కొరకు ఇచ్చిన క్వార్టర్స్ ను ఖాళీ చేయించి కూల్చడానికి చేస్తున్న ప్రయత్నలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి జియం కార్యాలయం శనివారం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జియంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి మాట్లాడుతూ జెకే ఓసి విస్తరణలో నష్టపోయిన వారికీ ఎటువంటి ఆధారం చూపించకుండా ఇచ్చిన క్వార్టర్స్ నుండి బలవంతంగా పంపించి వేయాలని సింగరేణి అధికారులు చూస్తున్నారని అన్నారు. నాడు ఆర్డీఓనే స్వయంగా ఇచ్చిన స్థలలు కేటాయించిన పట్టాలను చెల్లవని, ఇవి తాము ఇచ్చిన పట్టాలు కావని, నకిలీ పట్టాలు అని అధికారులు అనడం హాస్యాస్పదం ఉందని అన్నారు. పట్టాలు ఇచ్చిన అధికారులే నకిలీ పట్టాలు అనడం పలు అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు. నిర్వసితులు కొద్దీ మంది మాత్రమే ఉన్నారనే ఆలోచనతో అధికారులు పట్టించుకోకుండా భయపెట్టి, బెదిరించి బయటకు పంపాలని చూస్తున్నారని నిర్వసితులందరికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు ప్రత్యన్మయం చూపిన తర్వాతనే ఖాళీ చేయించాలని లేని పక్షంలో ఉద్యమలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్యాకేజీ విషయంలో అనేక అవకతవకలు జరిగాయని ఈ విషయంను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. నిర్వసితులందరికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్, జేకే ఓసి నిర్వసితులు అశోక్ పాసి, సరస్వతి పాసి, లలిత, చంద్రకళ, సుభద్ర, పార్వతి పాసి, కిషోర్, బాబూలాల్ పాసి, అనిల్, కుమారస్వామి, ఎల్లమ్మ, నర్సయ్య, లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ చారిటబుల్ కంటి ఆసుపత్రిని ప్రారంభించి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త
సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రెవెన్యూ కాలనీలో లయన్స్ చారిటబుల్ ఐ హాస్పిటల్ ను వరంగల్ పార్లమెంటు సభ్యుల డాక్టర్ కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు కంటి ఆపరేషన్ సేవలు అందించడం హర్షనీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. లయన్స్ చారిటబుల్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరిన్ని సేవలు విస్తృతం చేయాలని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, లయన్స్ స్థానిక ఇంచార్జ్ దీపక్ భట్టాచారి, అడ్వైజర్ వెంకటేశ్వరరావు లయన్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన మహిళా హెూంగార్డ్‌ను సత్కరించిన సిపి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మహిళా హెూం గార్డ్ పార్వతి మెహతను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారికి చక్రస్థానం, పుష్పయాగం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు స్వామివారి సుదర్శన చక్రస్నానం పుష్ప యాగము కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఇఓ %ఎ% భాస్కర్ ఆలయ చైర్మన్, ఎం సంజీవరావు ,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తున్న శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన ఘట్టాలు కొండా సురేఖ చొరవతో ద్విగ్విజయం పరుచుకున్నామని వీటన్నిటికీ సహకరించిన ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ ముదిరాజ్ రథసారధులను సత్కరించుకొని ధన్యవాదాలు తెలుపడం జరిగిందన్నారు, పుష్పయాగము లో సంగీత కచేరి చేసిన తోరణాల పద్మజ, బృందం చక్రస్నానంలో అర్చకులు వరియోగుల వేణుమాధవస్వామి, వేణు స్వామి, రామస్వామి, వరుణ్, గోవిందస్వామి ,శ్రావణ్ స్వామి, శ్రీకాంత్ స్వామి ,క్రాంతి స్వామి, కిరణ్ స్వామి, మురళీ స్వామి, అనంతరం పుష్పయాగం జరిపించారు, బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా, జిడబ్ల్యు ఎం సి సిబ్బందికి, విద్యుత్ సిబ్బందికి ,పోలీస్ శాఖ వారికి, ఆలయ సిబ్బందికి ,పుర ప్రముఖులకు, పురోజనులకు ,మహిళలకు, సహకరించిన దాతలకు, కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారాతి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు యాట సత్యనారాయణ ,గూడ శారద నాగరాజు, కొమ్ము రాజకుమార్, విశాల్ ,గజ్జల లింగమూర్తి బల్సుకురి గోపి,చందర్, సత్యం, మహేష్ ,బండి సురేష్ ,పద్మ, శ్రీనివాస్ ,ఇప్ప ఆదినారాయణ, రాజా కృష్ణ ,సాగర్, వెంకట్, శివ, అరుణ్ ,రాజేష్, శశి ,బబ్లు, బండి నగేష్, కూడా లావణ్య నవీన్ శ్రీను సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ దాతృత్వం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగర ప్రజలకు, ప్రయాణికులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగించే గ్రీన్ మ్యాట్ షెల్టర్ లు ఏర్పాటు..పోచంమైదాన్ బస్ షెల్టర్ కు తాత్కాలిక ఉపశమనం కల్పించిన ట్రాఫిక్ పోలీసులకు ధన్యవాదాలు.పోచంమైదాన్ లో బస్ షెల్టర్ పై కప్పు లేక గత రెండు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు. ఇదే విషయంలో ఎన్ని సార్లు వార్తలు రాసిన పట్టించుకొని రాజకీయ నాయకులు.మహిళా ప్రయాణికులు పోచం మైదాన్ బస్ సెంటర్లో నిలబడే అవకాశం కల్పించిన వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సార్‌కు సెల్యూట్ అంటున్న నగర ప్రజలు..
ఎండ తీవ్రతకు వాహనదారులు, ప్రయాణికులకు, పాదచారులకు ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్టు వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ తెలిపారు.వరంగల్ నగరంలో పలుచోట్ల ప్రయాణించే వాహనదారులు సిగ్నల్స్ వద్ద ఆగినప్పుడు బస్టాండ్లకు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా గ్రీన్ మ్యాట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు..

# నాలల పూడికతీత ప్రణాళిక బద్దంగా చేపట్టిండి



## నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్, అధికారులతో సమీక్ష..

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మహా నగరం వరద ముంపుకు గురికాకుండా నాలల పూడికతీత ప్రణాళిక బద్దంగా చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు.శనివారం జిడబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్, అధికారులతో వర్షాకాలంలో మహా నగరం వరదహెూముంపుకు గురికాకుండా నివారణ నిమిత్తం ముందస్తుగా చేపట్టాల్సిన నాలాల పూడికతీత తదితర చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలోని అన్ని డివిజన్లలో ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రధాన నాలాలు పరిశీలించి పూడికతీత కొరకు ప్రతిపాదనలు సమర్పించిన మేరకు, గ్రేటర్ వరంగల్ లోని నగరంలోని వడ్డేపల్లి, భద్రకాళి, నయింనగర్, బొంది వాగు, శాఖరాశికుంటా ప్రధాన నాలాలతో పాటు 33 ప్రధాన నాలాలు, యూటీ లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ ల పూడికతీత పనుల వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి వర్షాకాలం ప్రారంభం కాకముందేహెూఆయా పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ లు శ్రీనివాసరావు, రవి కుమార్, సంతోబాబు, మాధవి, డీఈలు రాజ్ కుమార్, రంగారావు, సారంగం, కార్తీక్ రెడ్డి, ముజమ్మిల్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగనాన్ని సందర్శించిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఈ రోజు ఏప్రిల్ 27న ఎల్కతుర్తి, హనుమకొండ లో జరుగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగనాన్ని సందర్శించడం జరిగింది.ఈ సభ ఏర్పాటు, పార్కింగ్, స్టేజి తదితరులు పనులను పర్యవేక్షించారు. అనంతరం ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ,27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సుమారు పది నుంచి పదిహేను లక్షల వరకు తెలంగాణ నలుమూలల నుంచి ప్రజలు పాల్గొంటారు అని,కనీ వీని ఎరుగని రీతిలో ఈ సభ జరుగుతుంది అని వద్దిరాజు పేర్కొన్నారు అనంతరం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆహ్వానం మేరకు వారి నివాసం లో మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే లు మాజీ ఎంపీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..